## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.16.03.2018.**

# సీ.సీ.టి.వి కెమెరాల నిఘాలో న్యూ పి అండ్ టి కాలనీ

## *సీ.సీ.టి.వి కెమెరాల పర్యవేక్షణ వ్యవస్థను ప్రారంభించిన పోలీస్ కమీషనర్*

విజయవాడ నగరంలో నగర పోలీస్ కమీషనర్ గారు మరియు అధికారుల సూచనల మేరకు నగరంలో పలు ముఖ్య కూడళ్లలో సి.సి.కెమేరాలను ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాకుండా ముఖ్యకూడళ్ళు మరియు షాపులలో కూడా ఈ సి.సి.కెమేరాలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సి.సి.కెమేరాల వలన చాలా చోట్ల దొంగతనాలు మరియు అల్లరిమూకల ఆగడాలు కూడా తగ్గుతున్నాయి.

ఈ క్రమంలోనే సి.సి.కెమేరాల వలన ఎన్నో కేసులను కూడా చేదించగలిగారు. పలు ముఖ్య కూడళ్లలో ఏర్పాటు చేసిన సి.సి.కెమేరాలను అన్నింటిని విజయవాడలోని కమాండ్ కంట్రోల్ నందు చూసే విధంగా టి.వి.లను ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంలో నిత్యం నగరంలో గణనీయంగా పెరుగుతున్న జనాభా అలాగే ఇబ్బడిముబ్బడిగా విస్తరిస్తూ క్రొత్తగా పుట్టుకు వస్తున్న కాలనీలు తదనుగుణంగా పోలీసుల సంఖ్య సరిపడినంత పెరగడం లేదు. ఈ సందర్భంగా ప్రజలు తమ వంతు పాత్రను నిర్వర్తించి, కొన్ని జాగ్రత్తలు తీసుకోగలిగితే సంఘంలో జరిగే పలు రకాల నేరాలను ప్రజా సహకారంతో అరికట్టవచ్చు. ప్రజా సహకారంతో పోలీసింగ్ మరిత మెరుగుపరచి ఉత్తమ పోలీస్ సేవలు అందించవచ్చు. ఈ దిశ చర్యలో భాగంగా ఈ రోజు పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలోని న్యూ పి అండ్ టి కాలనీలో అసోసియేషన్ వారు తమ కాలనీల్లో జరుగుతున్న దొంగతనాలు, ఆకతాయిల అల్లర్లు అరికట్టేందుకు కాలనీ మొత్తం సీసీ కెమేరాలు ఏర్పాటు చేసుకోగా ఈ రోజు అనగ ది.16.3.2018వ తేదిన వాటిని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో... పోలీస్ కమీషనర్ గారు న్యూ పి అండ్ టి కాలనీ వాసులను అభినందించారు. కాలనీల్లో నేరాలు జరుగకుండా మరియు అకతాయిలు అల్లర్లు జరగకుండా ఉండేందుకు ముఖ్యంగా ఉదయం సమయాల్లో వాకింగ్ చేసే మహిళలు మరియు పాఠశాలకు వెళ్ళి వచ్చే పిల్లల భద్రతకు సీసీ కెమెరాల ఏర్పాటు ముందస్తు భద్రతా చర్యలో భాగంగా సిసిటివి కెమేరాలు చాలా ఉపయుక్తంగా ఉంటాయని, అలాగే వాహన ఛోదకుల్లో క్రమశిక్షణ మెరుగుపడుతుందన్నారు. ఏదైనా సంఘటన లేదా నేరం జరిగినప్పుడు సాంకేతికంగా ఆధారాలను గుర్తించడం లేదా సేకరణ మరియు విశ్లేషణ ద్వారా తప్పు చేసిన వారిని పట్టుకునేందుకు సీసీటివి కెమెరాలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని, మరి ముఖ్యంగా ఆ ప్రాంతంలో సీసీటివి కెమెరాల నిఘా ఉందని తెలిస్తే నేరస్తులు కూడా నేరం చేసేందుకు సాహసించరన్నారు.

ముందస్థు భద్రత కోసం సీసీటివి కెమెరాలు ఏర్పాటు చేసుకొన్న న్యూ పి అండ్ టి కాలనీ వాసులు మరియు న్యూ పి అండ్ టి కాలనీ వెల్‌ఫేర్ అసోసియేషన్ సభ్యులను పోలీస్ కమీషనర్ గారు అభినందించి, నగరంలో నివసించే మిగతా కాలనీ వాసులు కూడా చొరవ చూపి ముందుకు వచ్చి న్యూ పి అండ్ టి కాలనీని ఆర్శంగా తీసుకొని సీసీటివి కెమెరాల ఆవశ్యకతపై దృష్టి సారించి ప్రాధాన్యతా క్రమంలో వాటిని ఏర్పాటు చేసుకోవడం ద్వారా అంతర్గత భద్రత కల్పించుకోవాలని ఆయన సూచించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో విజయవాడ పోలీస్ కమీషనర్ గారు, లా అండ్ ఆర్డర్-1 డిసిపి డా॥ శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్ గారు, ట్రాఫిక్ ఏ.డి.సి.పి శ్రీ నాగరాజు గారు, సెంట్రల్ జోన్ ఏసిపి శ్రీ సత్యానందం గారు, పటమట ఇనెస్పెక్టర్ శ్రీ ఉమామహేశ్వర రావు గారు, విజయవాడ మేయర్ శ్రీ కోనేరు శ్రీధర్, పోస్టల్ కాలనీ వెల్‌ఫేర్ సొసైటీ అధ్యక్షులు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

-- xx --